# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

సోమవారం 6 నవంబర్ 2023 | KARIMNAGAR | పేజీలు : 16
MONDAY, NOVEMBER 6, 2023 | | PAGES




కరీంనగర్: 4వ డివిజన్ ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్, చిత్రంలో మేయర్ సునీల్‌రావు, పార్టీ నగరాధ్యక్షుడు చల్లా హరిశంకర్

# ఆంధ్రోళ్లకు ఇంకా ఆశ చావలె..

.. 14లో

- కేసీఆర్ ఓడితే తెలంగాణను మళ్లీ కలుపుకుంటరు
- దొంగలకు సద్ది మోయద్దు.. గోస పడొద్దు
- కాంగ్రెస్ వస్తే పథకాలను ఎత్తేస్తది
- బీఆర్ఎస్‌తోనే దివ్యాంగులకు ఆత్మగౌరవం
- అభివృద్ధికి ఓటు వేయండి
- ప్రజా సంక్షేమానికి పట్టం కట్టండి
- అవకాశం ఇస్తే.. మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్
- దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం

తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆంధ్రోళ్లకు ఇంకా ఆశ చావలేదని, కేసీఆర్‌ను ఓడగొట్టి రాష్ట్రాన్ని మళ్లీ ఆంధ్రాలో కలుపాలని చూస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి, కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీల ముసుగులో ఆంధ్రా నాయకులు హైదరాబాద్‌లో అడ్డా వేశారని, దొంగలకు సద్ది మోయద్దని సూచించారు. ఆయన ఆదివారం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా బొమ్మకల్, మొగ్దుంపూర్, మల్కాపూర్ గ్రామాల నుంచి బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు, కరీంనగర్‌లోని పలు డివిజన్ల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు మంత్రి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. భగత్‌నగర్ రెడ్డి సంక్షేమ సంఘం, దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్నారు. సాయంత్రం నగరంలోని 4, 5, 27 డివిజన్లలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల మంత్రి ప్రసంగించారు. **- కార్పొరేషన్, నవంబర్ 5**




# పేదలకు వరం.. సర్కారు వైద్యం



- స్వరాష్ట్రంలో కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ దవాఖానలు
- అందుబాటులో అత్యాధునిక పరికరాలు.. ఆధునిక సేవలు
- భారీగా పెరిగిన ఓపీలు.. ఫ్రీగా వందకు పైగా పరీక్షలు
- పైసా ఖర్చు లేకుండా అరుదైన శస్త్రచికిత్సలు
- పూర్తి ఉచితంగా లక్షల్లో ఖర్చయ్యే ఆపరేషన్లు
- సగటున నెలలో 50కి పైగానే సర్జరీలు
- ప్రజలకు తప్పుతున్న ఆర్థిక భారం

..మధ్యపేజీలో




సర్కారు దవాఖాన కార్పొరేట్‌ను తలదన్నుతున్నది. ఒకప్పుడు 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు..' అనే నానుడిని చెరిపేస్తూ, స్వరాష్ట్రంలో తీసుకున్న చర్యలతో 'పదా పోదాం బిడ్డ.. సర్కారు దవాఖానకు..!' అనేంతగా నమ్మకం పెరిగింది. నాడు అధ్వానంగా మారిన దవాఖానలను బలోపేతం చేయడం, అత్యాధునిక వైద్య పరికరాలు, ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేసి, అపార అనుభవం ఉన్న వైద్య నిపుణులను నియమించడంతో కీలక సేవలన్నీ చేరువయ్యాయి. ప్రైవేట్‌లో లక్షలు పెట్టి చేసే మోకీలు, తుంటి మార్పిడి, శస్త్రచికిత్సలు పూర్తి ఉచితంగా అందుతున్నాయి. ఆనో రెక్టల్ ఫార్మేషన్, డిక్టారేషన్ లాంటి అత్యంత అరుదైన సర్జరీలు, ముక్కు, చెవి, గొంతు విభాగం, గైనకాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, జనరల్ సర్జన్, ప్లాస్టిక్ సర్జరీ, ట్రూమాకేర్ విభాగాల్లో అత్యాధునిక శస్త్రచికిత్సలు ఫ్రీగా జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని నాలుగు జిల్లాల ప్రధాన దవాఖానల్లో ఒక్కో నెలలో 50 నుంచి 60 ఆపరేషన్లు చేస్తుండగా, పేదల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. **- కరీంనగర్, నవంబర్ 5(నమస్తే తెలంగాణ)**

# కాంగ్రెస్ వస్తే అంధకారమే..

- 60ఏండ్ల పాలనలోనే చేయలేదు? ఇప్పుడేం చేస్తరు?
- అడ్డగోలు హామీలను నమ్మితే గోసపడుతాం
- కేసీఆర్ హయాంలోనే తెలంగాణలో ప్రగతి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- నర్సింగాపూర్, వెంకట్రావ్‌పల్లి, కొత్తపేటలో ఇంటింటా ప్రచారం

.. 14లో



ఇల్లంతకుంట : పెద్దలింగాపూర్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, నమస్కరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

# అధికారం కోసమే కాంగ్రెస్ పాకులాట

- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- 'హస్తం'పార్టీవి అబద్ధపు హామీలే..: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి
- పెద్దలింగాపూర్‌లో ఎన్నికల ప్రచారం

.. 6లో

# బీఆర్ఎస్‌ను ఆదరించండి

.. 3లో

- పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలి
- నగరంలో ప్రత్యేక వాకింగ్ ట్రాక్‌ల నిర్మాణం
- పట్టణంలో 60 ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు
- నగర మేయర్ సునీల్ రావు వెల్లడి
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాకర్స్‌తో సమావేశం



కరీంనగర్: హౌసింగ్‌బోర్డు కాలనీలో వాకర్స్‌తో కలిసి ప్రచారం చేస్తున్న మేయర్ సునీల్‌రావు